నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం
17 మార్చి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు




## కూటమి ప్రభుత్వ హయాంలో
# గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట

- కేంద్రమంత్రి పెమ్మసాని, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల వెల్లడి
- పెదకాకాని మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం
- గత ఐదేళ్లలో తట్ట మట్టి ఎత్తని వైకాపా సర్కార్
- రూ.6.70 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ. మంత్రి పెమ్మసాని, పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. పెదకాకాని మండలంలోని తక్కెళ్ళపాడు, పెదకాకాని, కొప్పురావూరు గ్రామాల్లో ఆదివారం సుమారు రూ. 6.70 (పి ఎం జి ఎస్ వై) కోట్ల విలువైన రహదారులు, కల్వర్టుల నిర్మాణాలకు స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో కలిసి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన, పలు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం తట్ట మట్టి కూడా ఎత్తలేదన్నారు. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే కూటమి ప్రభుత్వం కోట్లాది రూపాయల పనులు ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. దీంతోపాటు పలు పనులు  చాలా వరకు పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం తక్కెళ్లపాడులో ఒక కల్వర్టు, పెదకాకానిలో ఒక సీసీ రోడ్డు తప్ప అన్ని పనులు పూర్తి చేశామని వెల్లడించారు. తక్కెళ్లపాడు గ్రామంలో రూ. 43 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ప్రారంభోత్సవం, జాతీయ ఉపాధి మిగతా 3వ పేజీలో



# పీవీకే నాయుడు కూరగాయల మార్కెట్ సమస్యలు పరిష్కరిస్తా

- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని వెల్లడి
- కూరగాయల మార్కెట్ నిర్వాహకులతో సమావేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక, సూర్య బ్యూరో**

గుంటూరులోని పివికే నాయుడు మార్కెట్ సమస్యల ను పరిష్కరించేందుకు కృషి చేస్తానని  కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం జిఎంసి కౌన్సిల్ హాల్‌లో కూరగాయల మార్కెట్ పై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ సెంటర్ నుంచి పివికే మార్కెట్ కు కాలినడకన వెళ్లి పెమ్మసాని అక్కడి సమస్యలను స్వయంగా పరిశీలించారు. మార్కెట్‌లోని కూరగాయలు, ఇతర వ్యాపారులతో మాట్లాడి వారికున్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ అభివృద్ధి తదితర అంశాలపై అక్కడున్న వర్తక, వ్యాపార సంఘాల ప్రతినిధులతో చర్చించారు. తరువాత జరిగిన జిఎంసి కౌన్సిల్ హాల్ సమావేశంలో సంబంధిత మార్కెట్ వర్తక, వ్యాపారుల ప్రతినిధులతో పెమ్మసాని  ఆయా సమస్యలపై గురించి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ అభివృద్ధి రీత్యా బహుళ అంతస్తుల భవన నిర్మాణం, అందుకు అవసరమయ్యే నిధుల సమీకరణతో పాటు షాపు నిర్వాహకులపై అద్దెల భారం పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై ఈ సమావేశంలో పెమ్మసాని చర్చించారు. గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోవు ఆయా నిర్మాణాలలో ఏఏ పద్ధతులను అవలంబిస్తే ప్రజలకు, షాపుల నిర్వాహకులకు ఉపయోగకరంగా ఉంటుంది అనే అంశంపై అధికారులు, నాయకులు, షాప్ నిర్వాహకులు, వర్తక సంఘ ప్రతినిధులు తదితరులు నుంచి అభిప్రాయాలను తీసుకున్నారు. త్వరలో చేపట్టబోవు ఆ నిర్మాణం, నిధుల భారం పడకుండా తీసుకోవాల్సిన నిర్ణయాలపై పూర్తిస్థాయిలో చర్చలు జరిగిన



తర్వాత తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్రబాబు (నాని), నగర డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, ఈరంటి హరిబాబు, నూకవరపు బాలాజీ, జిఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్తు



- పరీక్షా కేంద్ద్రాల వద్ద 144 సెక్షన్ అమలు... జిరాక్స్ సెంటర్లు  మూసివేత
- స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు
- మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ పాల్పడితే చర్యలు
- పల్నాడు జిల్లా ఎస్పీ  కంచి శ్రీనివాస రావు

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** మార్చి 17 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ  కంచి శ్రీనివాస రావు ఐపీఎస్ తెలియచేసారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు తెలిపారు. పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 128 కేంద్రాలలో  పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేంద్రాలలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు. పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణ నిర్వహించేందుకు ఇతర శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేసామని, ప్రతి పోలీస్ స్టేషన్‌లో పరిధిలో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసామని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. అత్యవసర పరీక్షల సమయంలో మిగతా 3వ పేజీలో

## పది పరీక్షలకు సర్వం సిద్ధం

### కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
### పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసేయాలి
### మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ

**పెదకాకాని, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పది పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, వెనిగండ్ల, ఉప్పలపాడు ఈ ఐదు సెంటర్ల నందు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని తెలిపారు. మండల వ్యాప్తంగా 849 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, వారిలో గవర్నమెంట్ పాఠశాల నుంచి 560 మంది విద్యార్థులు, ప్రైవేటు పాఠశాల నుండి 289 మంది పది పరీక్షలు రాయనున్నారన్నారు. పది పరీక్షలు రాయడానికి హాజరవుతున్న విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. పది పరీక్షలు జరుగుతున్న సమయంలో మొబైల్ ఫోన్లో అనుమతి లేదని, పరీక్షలు గం. 9.30ని ప్రారంభమై గం. 12.45ని ముగుస్తాయని,విద్యార్థులు పరీక్ష సమయానికి సంబంధిత పరీక్ష కేంద్రాల వద్దకు ముందుగానే చేరుకోవాలని సూచించారు. పది పరీక్షలు నేపద్యంలో ఎవరైనా మాస్ కాపీయింగ్ పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా మాస్ కాపీ కాపీయింగ్ ను ప్రోత్సహిస్తే జైలు శిక్ష విధింపబడుతుందని అన్నారు. ఏ శాఖ నిబంధనలను పాటిస్తూ విద్యార్థులు అందరూ ప్రశాంతంగా పరీక్ష రాసి మంచి మార్కులు సాధించుకోవాలని సూచించారు.

## పోలీసుల పేరుతో వచ్చే ఫేక్ కాల్స్ నమ్మవద్దు.. రూరల్ సీఐ పి.రామకృష్ణ



**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** నిన్నటి నుండి ఒక ఆడియో బాగా వైరల్ అవుతుంది. నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ నుండి మూర్తి అనే పేరుతో ఒక యువకుడుకి ఫోన్ వచ్చింది. వాస్తవంగా మా స్టేషన్ లో అలాంటి వారు ఎవరు లేరు. అది పూర్తిగా ఫేక్ కాల్. అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పోలీస్ అని చెప్పి ఫోన్ చేసిన వ్యక్తి గురించి విచారణ చేస్తున్నాం. త్వరలోనే సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుంటాం.

## నేడు డయల్ యువర్ కమిషనర్



**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్:** గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనం తరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన నియోజకవర్గ ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు రాయ బోతున్న విద్యా ర్థులం దరికి ఆల్ ది బెస్ట్.పదవ తరగతి ఫలి తాలే జీవితంలో ఉన్నత చదు వుకు తొలి మెట్టు. మీరందరూ పరీక్ష హాల్ కు ముందుగానే చేరుకోండి.మీ తల్లిదండ్రుల కష్టాలను, ఉపాధ్యాయుల శ్రమను, మీ భవిష్యత్తును గుర్తు చేసుకుని ఎలాగైతే పరీక్షలకు సన్నధమయ్యారో అదే విధంగా పరీక్షలు ఎలాంటి ఒడిదుడుకులకు, ఒత్తిళ్లకు లోను కాకుండా ప్రశాంతంగా రాయండి.అందరూ విద్యార్థులకు మరోమారు ఆల్ ది బెస్ట్.

# బీసీల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న పప్రభుత్వాలు : కేసన





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లానరసరావుపేట పత్రికా సమావేశం ఏర్పాటు చేసినారు, ఈ సమావేశానికి ముందుగా, పల్నాడు బస్టాండ్ లో ఉన్న మహాత్మ జ్యోతి రావు పూలే గారి విగ్రహానికి మరియు విశ్వకర్మ ,పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాలకు పూలమాలలు సమర్పించి, హెూటల్ సాయి గ్రాండ్ నందు పత్రిక సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో నరసరావుపేట నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులుగా సుతారం విశ్వేశ్వరరావు ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు గారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు కేంద్రంలో బీసీ కులాల జనగణన, చేపడతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి, అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి చూపుతోందని, అలాగే రాష్ట్రంలో తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారకంలోకి వచ్చిన వెంటనే బీసీ రక్షణ చట్టం తెస్తామని, అలాగే నామినేటెడ్ పదవులలో బీసీలకు 50 శాతం ఇస్తామని కుటమీ ప్రభుత్వం హామీ ఇచ్చి, నేడు హామీలను నెరవేర్చే దిశగా వెళ్లాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్లో ఉన్నత విద్య అభ్యసించడానికి బీసీ విద్యార్థులకు ఎంట్రన్స్ ఫీజులు ఓసీల తో సమానంగా ఫీజులు వసూలు చేస్తున్నారని వెంటనే అన్ని రకాల సెట్స్ ,లా సెట్, ఎంసెట్ పాలీసెట్, ఇతర అన్ని రకాల సెట్లకు బీసీ విద్యార్థులకు ఎంట్రన్స్ ఫీజు తగ్గించాలని, ఈ విధానంపై గతంలో అనేక ప్రభుత్వానికి విన్నవించిన నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఈ సమస్యపై మంత్రి నారా లోకేష్ గారు స్పందించి బీసీ విద్యార్థులకు ఎంట్రన్స్ సెట్స్ ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేసినారు.. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా అధ్యక్షులు యామా మురళి మాట్లాడుతూ, వైసిపి గవర్నమెంట్ లో మాచర్ల లోబీసీలకు చెందిన చంద్రయ్య హత్యపై నేడు కూటమి ప్రభుత్వం సిఐడి కి అప్పగించిన, విధంగానే రేపల్లె లో జరిగిన, పదవ తరగతి విద్యార్థి అమర్నాథ్ గౌడ్ హత్య కేసును కూడా సిబిఐ కి బదిలీ చేసి, తగిన విచారణ జరపాలని అధికారంలోకి రాకముందు నారా లోకేష్ గారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా బాధితులకు వెంటనే న్యాయం చేస్తారని చెప్పిన విధానాన్ని, వెంటనే అమల్లోకి తేవాలని డిమాండ్ చేసినారు.. ఈ కార్యక్రమంలో, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు కాకుమాను రమేష్, నరసరావుపేట మండల అధ్యక్షులు నాగారపు గురు ఆంజనేయులు రొంపిచర్ల మండల అధ్యక్షులు గాలి సాంబశివరావు రజక సంఘ నాయకులు చట్టూ శ్రీరాములు సుంకుల మస్తాన్రావు గార్లపాటి ప్రసన్న బోసు బాబు పుట్టుకూరి మణికంఠగౌడ సంఘ నాయకులు నేరగాని నరసింహారావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు యామా మురళి తదితర బీసీ కులాల నాయకులు పాల్గొన్నారు..

# మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు : కొంజేటి నాగశ్రీను



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఆయన స్మృతికి నివాళులు అర్పించిన వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను రాయల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగువారందరూ నిత్యం స్మరించుకోదగిన మహానుభావుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మత్యాగం తెలుగువారి దృఢసంకల్పానికి నిదర్శనం. ఆ మహనీయుని జయంతి సందర్భంగా అమరజీవి త్యాగాన్ని స్మరించుకుందాం ఈ కార్యక్రమంలో వినుకొండ జనసేన పార్టీ అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు శావల్యాపురం మండల అధ్యక్షుడు అడపాల అనిల్ కుమార్ బీసీ నాయకులు, తుమ్మ అనిల్ తెల్ల మేకల రమేష్ తిరుమల మండల కార్యదర్శి గణప రమేష్ శివ చిరంజీవి అనిల్ శివ సాయి నాగరాజు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో పదవ తరగతి పరీక్షలు రెండు కేంద్రాలలో మార్చి 17 నుండి ఏప్రిల్ 1 వరకు జరుగనున్నవి. జడ్పీ హై స్కూల్ మాచవరం నందు 256, జి కే హై స్కూల్ 231 మంది విధ్యార్థులు మొత్తం 487 మంది విద్యార్థులు హాజరగుచున్నారు. ఇందు కొరకు 32 మంది ఇన్విజిలటర్లు, 2 చీఫ్ సూపరెడెంట్లు, 2 డిపార్టుమెంట్ ఆఫీసర్లు విధులు నిర్వహించుచున్నారు. 2 పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఆవసరమైన బల్లలు ఏర్పాటు చేయటమైనది మరియు ప్రతీ పరీక్షా సెంటరులో లైట్లు, ఫ్యాన్లు, త్రాగు నీరు విద్యార్దులకు అందుబాటులో ఉంచటమైనది. విద్యార్దులకు ఆరోగ్యపరమైన సహాయం కొరకు హెల్త్ డిపార్టుమెంటు వారి సహకారంతో ఎ ఎన్ యం లు ఆవసరమైన మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లులతో అందుబాటులో ఉంటారు. ప్రతీ విద్యార్థి వారి గ్రామం నుండి పరీక్ష కేంద్రాలకు రావడానికి ఉచిత ఆర్ టీ సి సదుపాయం కలదు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని విద్యార్థులను పరీక్షా కేంద్రానికి అర గంట ముందు చేరుకోనే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా మరియు విధ్యార్థులు పరీక్ష కేంద్రం నందు ప్రశాంతంగా పరీక్ష రాయవలెనని విదార్థులను ఎంఈఓ-1 ఎ.శ్రీనివాస్ రెడ్డి మరియు ఎంఈఓ-2 డి. శ్రీదర్ లు తెలిపారు.

## లాడ్జి పై నుండి జారిపడి వృద్ధుడు మృతి



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు లాడ్జి నుండి జారిపడి వృద్ధుడు మృతి చెందిన ఘటన ఆదివారం కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ వీరయ్య చౌదరి తెలిపిన వివరాల ప్రకారం వేమూరు గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ (58) సుమారు 10 సంవత్సరాల నుండి గుంటూరులోని పలు లాడ్జిలలో స్లీపింగ్ పనులు చేసుకుంటూ నివాసం ఉంటున్నాడు. అతను ప్రస్తుతానికి నాజ్ సెంటర్ ఆంజనేయ స్వామి దేవాలయం వెనుక ఉన్న సాయి భవాని లాడ్జిలో పనిచేస్తున్నాడు. రోజులాగే ఆదివారం కూడా పనిచేసేందుకే లాడ్జికి వచ్చి లాడ్జ్ పై నుండి ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. తల కు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే దుర్గ ప్రసాద్ మృతి చెందాడు. సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న కొత్తపేట ఎస్సై రమేష్ మృతదేహాన్ని వైద్య పరీక్షలు నిమిత్తం జిజిహెచ్ కు తరలించారు. ఈ ఘటనపై కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ

**-టీడీపీకి నిబద్ధతో సేవలు అందించింది వడ్డెర్లే:ఎమ్మెల్యే జూలకంటి**

**నా గెలుపులో వడ్డెర్ల పాత్రను ఎన్నడూ మరవను : ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు**



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణంలోని మున్సిపల్ కూడలి నందు నూతనంగా నిర్మించిన వడ్డెర్ల ఆత్మగౌరవం వడ్డెర ఓబన్న విగ్రాహావిష్కరణ కార్యక్రమం ఆదివారం హట్టహాసంగా జరిగింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిధులకు వడ్డెర సాధికార సంఘం ఆధ్వర్యంలో స్థానిక పార్క్ సెంటర్ నుంచి భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓబన్న విగ్రహం వరకు అడుగడుగునా జన నీరాజనాల నడుమ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్చరణలు, భారీ జయజయ ధ్వానాలతో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, వడ్డెర్ల ఆత్మగౌరవం స్వర్గీయ ఓబన్న నూతన విగ్రహావిష్కరణోత్సవం కన్నుల పండుగగా సాగింది. అనంతరం ఏర్పాటు చేసిన వడ్డెర ఆత్మగౌరవ చైతన్య సదస్సులో ముఖ్య అతిధులు పాల్గొని మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి పార్టీకి వెన్నుదండుగా నిలవడమేకాకుండా ఎంతో నిబద్ధతో పనిచేసింది వడ్డెర సామాజీకవర్గీయులేనని గుర్తు చేశారు. తన గెలుపులో ప్రముఖ పాత్ర పోషించిన వడ్డెర సామాజీకవర్గాన్ని అన్ని విధాలుగా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. టీడీపీ అంటేనే మా పార్టీ.., పార్టీ అంటే మేమే అని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వడ్డెర సామాజీకవర్గం 2024 సాధరణ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేశారని స్పష్టం చేశారు. చరిత్రలో చిరస్మరణీయుడైన తెలుగు రత్నం ఓబన్న వారసులుగా ఉన్న వడ్డెర్లకు తెలుగుదేశం ద్వారానే రాజకీయ ప్రాధాన్యత దక్కుతోందిన ఆయన భరోసా ఇచ్చారు. సామాజీకవర్గాల్లో సంస్కరణలు తీసుకొచ్చిన తెలుగుదేశం పార్టీలో వడ్డెర్లకు కచ్చితంగా సముచిత స్థానం ఉంటుందని ఆయన చెప్పారు. రాజకీయ రిజర్వేషన్ ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తనవంతుగా తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నరసరావుపేట ఎంపీగా రెండు పర్యాయాల విజయంలో వడ్డెర్ల పాత్ర ఎంతో కీలకమని లావు శ్రీ కృష్ణదేవరాయలు గుర్తు చేసుకున్నారు. శరీరాన్నే ఆయుధంగా మల్చుకుని ఓబన్న చేసిన స్వాతంత్ర్య పోరాటం అందరికీ ఆదర్శమన్నారు. రాజకీయ ప్రాధాన్యతతో పాటు క్వారీల్లోనూ, ఇసుక రవాణలో వడ్డెర సామాజీకవర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించడంలో తన వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అలానే సత్రశాల నందు వడ్డెర సామాజీకవర్గం నూతనంగా నిర్మించిన సత్రానికి నిధులు మంజూరు చేసి, అభివృద్ధికి సహకరిస్తానని ఎంపీ లావు భరోసా ఇచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా వడ్డెర్లు ఎదగేలా కావాల్సిన సబ్సిడి రుణాలను బ్యాంకు ద్వారా అందించడంలో తనవంతు సహకారం ఉంటుంది ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మాచర్ల నడిబొడ్డున వడ్డెర్ల ఆత్మగౌరవాన్ని సగర్వంగా నిలబెట్టేందకు కృషి చేసిన ప్రతిఒక్కరికీ ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్రాధ్యక్షుడు ఎం.ధారు నాయక్, తెలుగుదేశం పార్టీ మాచర్ల పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ పోలూరి నర్సింహారావు, వడ్డెర సాధికార సంఘం పెద్దలు, నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పొట్టిశ్రీరాములు రాష్ట్ర సాధన కోసం చేసిన త్యాగం భావితరాలకు ఆదర్శమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా గుంటూరు మార్కెట్ సెంటర్ లో ఆయన విగ్రహానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ఎమ్మెల్యే మాధవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు జీవితం అందరికి ఆదర్శమని, మహాత్మాగాంధి స్వాతంత్ర్య పోరాట పిలుపులో భాగంగా పొట్టి శ్రీరాములు జాతీయోద్యమంలో పాల్గొన్నారని, తెలుగు మాట్లాడే వాళ్ళకు ప్రత్యేక రాష్ట్రసాధన కోసం నిరాహారదీక్ష చేస్తూ తన ప్రాణాలను త్యాగం చేసి అమరజీవిగా నిలిచారని ఎమ్మెల్యే మాధవి కొనియాడారు.



## కట్ట సాంబయ్యకు నివాళులర్పించిన డాక్టర్ గజ్జల

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండలం నందిగం గ్రామంలో వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్ట సాంబయ్య ఈ రోజు అనారోగ్య కారణంగా పరమపదించారు. సమాచారం తెలుసుకున్న నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి నందిగం గ్రామంలోని సాంబయ్య నివాసానికి వెళ్లి వారి పార్ధవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తనపల్లి నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండల మాజీ సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులను పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకోని వెళ్ళుటకు సంసిద్ధంగా ఉంటారని జిల్లా ఎస్పీ తెలిపారు. విద్యార్థులు ఉదయం 9.30 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించినందుకు విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి ఫలితాలతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని, పరీక్ష కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు మరియు పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది, వ్యక్తులు గానీ ఉండరాదని అన్నారు. చిట్టీలు, పుస్తకాలు పెట్టి మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు విద్యార్థులు ఎవరైనా పాల్పడినా, వారికి ఎవరైనా సహకరించిన వారిపై విద్య నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన మరియు విద్యార్థులు పరీక్షల సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే సహాయం కొరకు వెంటనే డయల్:100/112 కు సమాచారం అందించాలని శ్రీ ఎస్పీ తెలియచేసారు.

### కూటమి ప్రభుత్వ హయాంలో

## గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట

(మొదటి పేజీ తరువాయి)



హామీ పథకం కింద కేటాయింపజేసిన రూ. 23 లక్షలతో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు..అయితే తక్కెలపాడు ప్రజలు తమకు దాదాపు అన్ని పనులు పూర్తయ్యాయని, ఒక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఆ పని కూడా తప్పకుండా పూర్తి చేస్తాం అని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. దీంతోపాటు పెదకాకానిలో రూ. 70 లక్షలతో మూడు పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు పూర్తి చేశాం. పీఎం జిఎస్ వై కింద రూ. 4.71 కోట్లతో శంకుస్థాపన చేశారు. బాపట్ల - బుడంపాడు నేషనల్ హైవే కింద నాలుగు లైన్ల రహదారిగా విస్తరణ చేయాలని ఇప్పటికి నాలుగు సార్లు ధూళిపాళ్ల నరేంద్ర కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న రహదారిని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి మార్పిడి చేసి ఏర్పాటు చేయాలని, ఆ ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోదీ ఆమోదిస్తేనే జరుగుతుంది. కచ్చితంగా ఆ దిశగా ప్రయత్నించి, పనులు పూర్తి చేస్తాం అని పెమ్మసాని హామీ ఇచ్చారు. కూటమి నేతలకు ఢిల్లీలో ఉన్న అవకాశాలు, సత్సంబంధాలు అన్నిటిని ఉపయోగించి నరేంద్ర అడిగిన మేరకు పనులు పూర్తిచేసే బాధ్యత తీసుకుంటాం. పొన్నూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న మానస సరోవరం అభివృద్ధిని కూడా చేయించాలని నరేంద్ర కోరుతున్నారు. ఆ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తాం. అన్నారు.ఇక్కడ నరేంద్ర ని, నన్ను కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడంతోపాటు రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ, కేంద్రంలో నాకు ఒకే శాఖ కావడం వల్ల పనులు మరింత వేగవంతంగా పూర్తి చేసే అవకాశం లభించిందని మంత్రి చెప్పారు. పొన్నూరులో రాబోయే 5-10 ఏళ్లలో అభివృద్ధిని చూసి సుస్థిరమైన ప్రభుత్వాన్ని మీరు నమ్మి ముందుకు తీసుకెళ్ళే బాధ్యత తీసుకోవాలి. కార్యక్రమంలో భాగంగా పెదకాకాని గ్రామ ప్రారంభంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ , కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పూల మాలలు వేసి ఎన్టీఆర్ కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపాడు, పెదకాకాని, కొప్పురావు గ్రామాల్లోని టిడిపి జనసేన బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైలు క్రింద పడి మహిళ మృతి

**నరసరావుపేట., మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని టీట్ కో ఇల్లు ప్రక్కన ఉన్నటువంటి రైలు పట్టాల వద్ద ఎగువకు వెళ్ళు గుంటూరు డోన్ ఎక్స్ప్రెస్ రైలు బండి కింద పడి తనంతట తానుగా ఆత్మహత్య చేసుకుని మృతి చెందినది. మృతి చెందిన మహిళ నలుపు మరియు నీలం రంగు పూల డిజైన్ చీర మరియు నీలం రంగు జాకెట్టు ధరించి ఉన్నది. మృతురాలని నరసరావుపేట ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ మార్చి రూమ్ లో భద్రపరచడమైనది మృతురాలి వివరాలు తెలిసిన యెడల నరసరావుపేట రైల్వే ఎస్ ఐ. శ్రీనివాసరావు నాయక్, సెల్ 9440438256, 7013600365 తెలియజేయగలరని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోపిరెడ్డి




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని ప్రకాష్ నగర్ నందు 11వ వార్డు ఇంచార్జి సానికొమ్మ రమణారెడ్డి కుమార్తె అనురాధ వివాహ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జిలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన తైక్వాండో పోటీలు




**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక చెంచుపేట అమరావతి ప్లాట్స్ లోని ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో గుంటూరు తైక్వాండో అసోసియేషన్ సహకారంతో నిర్వహిస్తున్న పోటీలు ఆదివారం ముగిసాయి. ఈ సందర్భంగా విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న వారికి మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ వల్లూరి మహాలక్ష్మిపతి, తైక్వాండో అకాడమీ గౌరవాధ్యక్షులు అందె బాలచంద్రమౌళిలు 159 మందికి విజేతలకు బంగారు, వెండి కాంస్య పతకాలను ప్రశంసా పత్రాలను అందించారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వల్లూరి లక్ష్మీపతి మాట్లాడుతూ తైక్వాండో నేర్చుకొనుటవలన శారీరక సౌష్టవము, మానసిక పరిపక్వత మనోధైర్యము కలుగుతుందని తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహం అందించాలన్నారు. గుంటూరు జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు పి.బాలకృష్ణ, సెక్రటరీ పడవల సుబ్బారావు, యూనిట్ టైక్వాండో క్లబ్ డైరెక్టర్ బట్టు నాగరాజు, ఏపీటిఏ వైస్ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ సలాం, జాయింట్ సెక్రటరీ ఖాదర్ భాషా, టెక్నికల్ డైరెక్టర్ గాదె వీరబసవయ్య నేషనల్ రిఫరీ కే వినయ్, దుర్గాప్రసాద్,దామర్ల సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గం లో బీజేపీ బలోపేతమే లక్ష్యం



గుంటూరు మేజర్ న్యూస్ : ప్రత్తిపాడు మండలంలో భారతీయ జనతాపార్టీ మండల తొలి కార్యవర్గ సమావేశం ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు దత్త ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, గుంటూరు జిల్లా పార్లమెంట్ సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, గుంటూరు జిల్లా క్రియాశీలక ఇన్చార్జి కొత్తూరు సుబ్బారావు, వైవీ సుబ్బారావు, బిజెపి సీనియర్ నాయకులు బజరంగ్ రామకృష్ణ ఈకార్యక్రమానికి అతిధులుగా హాజరయ్యారని మండల అధ్యక్షులు కటారి. దత్త ప్రసాద్ సాగర్ తెలియజేశారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, సంస్థాగతంగా చేపడుతున్న మార్పులు గురించి చర్చించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల పదాధికారులు తదితరులు పాల్గొన్నారు

# పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరం





- కేంద్ర మంత్రి పెమ్మసాని వెల్లడి
- ఘనంగా పుట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరులోని స్థానిక మార్కెట్ సెంటర్ లో గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యేలు గల్లా మాధవి , బి. రామాంజనేయులు , మొహమ్మద్ నశీర్ అహ్మద్ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ పట్టుదలకు, పోరాట పటిమకు, సంకల్పానికి అమరజీవి పొట్టి శ్రీరాములు నిదర్శనం. అన్నారునేడు, రేపు ఎవరైనా సరే వ్యక్తిగత సమస్యల గురించి ప్రశ్నిస్తుంటారు. అది తప్పేమీ కాదు. కానీ, ప్రజల కోసం రాష్ట్రం కోసం, ప్రాణత్యాగం చేసిన వారిలో పొట్టి శ్రీరాములు. ముందున్నారని చెప్పారు. అలాంటి స్ఫూర్తిని మనందరం ఆదర్శంగా తీసుకోవాలి ఆత్మ గౌరవానికి సంబంధించిన అంశం లో గాని ఏఇతర అంశాలపై అయినా సరే ఉక్కు సంకల్పంతో పోరాడితే సాధించలేనిది ఏదీ లేదు. అలాంటి ఉక్కు పటిమకు నిదర్శనం పొట్టి శ్రీరాములు ఆదర్శులు ఆయన జయంతి సందర్భంగా మరోసారి స్మరించుకోవడం ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్రబాబు, జనసేన జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, జీఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు, మైనారిటీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని, కార్పొరేటర్లు ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువతి ఆత్మహత్య - కేసు నమోదు



**గుంటూరు క్రైమ్ మెజర్ న్యూస్ :** మూడు నెలల క్రితం పెద్దలను ఎదిరించి మరి ఎళ్లి చేసుకున్న యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. నల్లపాడు సిఐ కే వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్‌కు చెందిన గీతిక గుంటూరు ద్వారకా నగర్ కు చెందిన కొప్పుల సాయికుమార్ ను ఇంస్టాగ్రామ్ రిల్స్ ద్వారా ఏర్పడిన పరిచయం ద్వారా ప్రేమించి వివాహం చేసుకుంది. మూడు నెలల అనంతరం మార్చి 14వ తేదీన సాయి ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయింది. విషయం తెలుసుకున్న నల్లపాడు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వైద్య పరీక్షల నిమిత్తం గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వంశీధర్ తెలిపారు.

## రంజాన్ పండుగను పురస్కరించుకుంది పేదలకు దుస్తుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**గుంటూరు, మేజర్ న్యూస్ :** రంజాన్ మాసం పురస్కరించుకొని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి చేతుల మీదుగా పేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం విద్యానగర్ లో ఆదివారం జరిగింది. టీడీపీ నేత అల్తాఫ్, సాహీర బానులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళ మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి పేదలకు దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన నెల రమజాన్ నెల అని, క్రమశిక్షణ, దాతృత్వం, ఆధ్యాత్మిక చింతన. ఈ మూడింటి కలయికే రంజాన్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ నెలల్లో అత్యంత నిష్టతో కఠినమైన ఉపవాసాలు ఆచరిస్తారని, ఈ నెలలో పేదలకు సదఖా పేరుతో సహాయము చేస్తారని, ఇందులో భాగంగా అల్తాఫ్ ముందు వచ్చి ఎంతమందికి దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టటం అభినందనీయమన్ని ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు. కార్యక్రమంలో కొమ్మినేని కోటేశ్వరరావు, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్ మరియు గంటా పెద్దబ్బాయి, మౌళిక, దిలావర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కాసుకి జనసేన నేతల పరామర్శ





**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్ :** గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఇటీవల తన ఇంట్లో ప్రమాదవశాత్తు జారిపడి గాయపడ్డారు. ఆయన ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న నరసరావుపేట జనసేన ఇంఛార్జి, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, అధికార ప్రతినిధి ఎస్కే. ఆఢ్రుఫ్ కాసు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీమంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. వారి యోగక్షేమాలు గురించి మాట్లాడి తెలుసుకున్నారు. కృష్ణారెడ్డి, జనసేన నేతలు మధ్య సరదాగా కాసేపు కబుర్లు చెప్పుకున్నారు. ఈకార్యక్రమంలో జనసేన నరసరావుపేట నేతలు టెడ్ల వెంకటేశ్వర్లు, ఎస్కే.బాషా, ఖాజా, మదిరే ఖాజా పాల్గొన్నారు.

# పల్నాటి చరిత్రను మనమే పరిరక్షించుకోవాలి





**దాచేపల్లి మేజర్ న్యూస్ :** దాచేపల్లి మండలం గ్రామాలపాడు గ్రామంలో వెయ్యి సంవత్సరాల నాటి నాయకురాలు నాగమ్మ నిర్మించిన శివాలయం పున ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం వైభవంగా నిర్వహించారు. నాయకురాలు నాగమ్మ ప్రాంగణము నందు విశ్వధర్మ పరిరక్షణ వేదిక – సాధుపరివార్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జంగా కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో శ్రీ పార్వతీ దేవి సమేత చెన్నమల్లిఖార్జున స్వామి వార్ల దేవస్థానము (పల్నాడు శ్రీ మహా శైవక్షేత్రము) పున: ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ శ్రీ బొల్ల రాజగోపాల్ నాయుడు(బి. ఆర్. నాయుడు) నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ,మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి , తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి పాల్గొన్నారు. ఉదయం 8: 58 నిమిషాలకు ప్రతిష్టా కార్యక్రమాన్ని వేద పండితుల సాక్షిగా ఘనంగా నిర్వహించారు. నాయకురాలు నాగమ్మ ప్రాంగణం అంతా శివనామస్మరణతో ఓం నమశ్శివాయ అంటూ మారుమోగిపోయింది. పున ప్రతిష్ట అనంతరం శివపార్వతుల కళ్యాణాన్ని వేద పండితులు ఘనంగా నిర్వహించారు. భక్తులు కన్నుల పండగగా ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఎంపీ లావు కృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఆనాటి రాతి కట్టడం ఎంతో అద్భుతంగా ఉందని పలనాటి చరిత్రను మనం పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నందుకు చాలా ఆనందంగా ఉందని ఈ కార్యక్రమానికి నా వంతు సహకారాన్ని అందిస్తానని ఆయన అన్నారు. గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పల్నాటి చరిత్ర మన చరిత్ర అని మన చరిత్రను మనమే పరిరక్షించుకోవాలని పల్నాటి ప్రజల ముక్కుసూటితనం వారి సొంతమని ఈ సైవక్షేత్ర నిర్మాణానికి ప్రభుత్వం నుంచి గాని నా వ్యక్తిగతంగా కానీ నిధులు సమకూర్చటంలో నా వంతు కృషి నేను చేస్తానని గత టిడిపి హయాంలో పుష్కరాలు వచ్చిన సమయంలో పల్నాడుకు 151 కోట్ల నిధులను తీసుకువచ్చి పుష్కరకార్లను కట్టించామని ఈ శైవ క్షేత్ర నిర్మాణం పూర్తయ్యే వరకు నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా

- కన్నుల పండుగగా నాగమ్మ శైవ క్షేత్ర పున ప్రతిష్ట కార్యక్రమం
- హాజరైన అతిరథ మహారథులు
- పల్నాటి ప్రజలు నిజాయితీకి మారుపేరు ఎంపీ లావు
- ముక్కుసూటితనం పలనాటి ప్రజల సొంతం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు
- గామాలపాడు శైవ క్షేత్రానికి అందరూ నడుం బిగించాలి శివ స్వామి
- గుడిలో పైన ఆ రాతి కట్టడం అద్భుతం టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

హామీ ఇచ్చారు. తాళాయపాలెం సేవా క్షేత్ర పీఠాధిపతి శివ స్వామి మాట్లాడుతూ ఈ శైవ క్షేత్రం అనుకున్నట్లుగా ముందుగా చెన్నమల్లేశ్వర స్వామి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించామని తర్వాత నాలుగు వైపులా రాజ గోపురాలు మాడవీధులు పల్నాటి చరిత్రకు సంబంధించిన మ్యూజియం ఆధ్యాత్మిక కేంద్రం వృద్ధ ఆశ్రమం, గోసాల 272 అడుగుల రాజగోపురం నిర్మాణం ప్రజల సహకారాలతో పూర్తి చేస్తామని ఈ కార్యక్రమంలో అందరూ పాలుపంచుకోవాలని అవసరమైతే నేను కూడా గ్రామ గ్రామాన తిరిగి జోలె పట్టుకుని నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఎంతటి మహోతర కార్యక్రమంలో అందరూ పాలు పంచుకోవాలని అన్నారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పల్నాడు మొట్టమొదటి మహిళా మంత్రిని నాయకురాలు నాగమణి 11వ శతాబ్దంలోనే ఆమె మహిళా మంత్రిగా చేసి మహిళలు కూడా అన్నిట్లో రాణించగలరని ఆమె నిరూపించారు అంతేకాకుండా పవిత్రమైన నాగులేరు లో స్నానమాచరించి ఈ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసేవారని చరిత్ర చెబుతుందని అంతటి ఘన కీర్తి కలిగిన ఈ దైవ క్షేత్రం నిర్మాణానికి పల్నాటి ప్రజలు అందరూ తమ వంతు కృషి చేయాలని పలనాటి చరిత్రకు సంబంధించిన పుస్తకాలు రాసేవారు ఎవరైనా ఉంటే నేను సహకరిస్తానని ఇంతటి గొప్ప కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తికి శివ స్వామి కి ధన్యవాదాలు తెలియజేశారు. కారంపూడి చెన్నకేశవ స్వామి దేవస్థానం పీఠాధిపతి తరుణ్ మాట్లాడుతూ కారంపూడి చెన్నకేశవస్వామి దేవస్థానం పల్నాటి ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఐదు రోజులపాటు నిర్వహిస్తామని ఇక్కడ కూడా ఒక రోజు కానీ రెండు రోజులు కానీ ఇక్కడ కూడా నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేస్తామని పల్నాడు ప్రాంతం కక్షలు కార్పన్యాలు వదిలేసి ఆధ్యాత్మిక వైపు మొగ్గు చూపుతున్నారని ఇది ఒక శుభసంకేతమని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ దేవాలయం నిర్మాణం చేయాలని 2005 వ సంవత్సరం నుండి నిర్మాణం చేయాలని అనుకుంటున్నా ఇప్పటికే కార్యరూపం దాల్చిందని ఈరోజు ఇక్కడ పున ప్రతిష్ట చేయడం చాలా ఆనందంగా ఉందని మనిషి జీవిస్తే మహా అయితే 100 సంవత్సరాలు జీవిస్తాడు కానీ చరిత్రలో నిలిస్తే అతనికి మరణం ఉండదని అతని పేరు ప్రఖ్యాతలు తరతరాలు చెప్పుకుంటారని అదే బాటలో ఆరోజు నాయకురాలు నాగమ్మనడిచిందని అందుకే ఇప్పటికీ మనం ఆమె గురించి మాట్లాడుకుంటున్నామని అన్నారు త్వరలో ఈ గుడికి సంబంధించి గ్రామ గ్రామాన కమిటీలు వేస్తామని ఆ కమిటీల ద్వారా నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేస్తామని ముందుగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. పిడుగురాళ్ల జడ్పిటిసి జంగా వెంకట కోటయ్య గామాలపాడు సర్పంచ్ జంగా సురేష్ వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మూడు రోజులుగా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వధర్మ పరిరక్షణ వేదిక మరియు సాధుపరివార్ పూజ్య స్వామీజీలు, మఠాధిపతులు, ఆశ్రమాధిపతులు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం,మాజీ ఎమ్మెల్సీ టీజీవి కృష్ణారెడ్డి,పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త చిన్న సుబ్బారావు, ఆర్యవైశ్య టిడిపి నాయకులు పాండురంగ శ్రీనివాసరావు, దాచేపల్లి మండల కన్వీనర్ బెల్లంకొండ చంద్రశేఖర్ బద్రి, దాచేపల్లి మున్సిపల్ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, బత్తుల వెంకయ్య, బెహరా శ్రీనివాసరావు, జంగా సైదులు ఉప్పుకొండలు, చలువాది సాంబయ్య, బొమ్మా సంజీవరావు, బొమ్ము వెంకటేష్, లంకమళ్ళ వెంకటేశ్వర్లు, వాసం అచ్చయ్య, మంచి గురవారావు, శంకర శెట్టి జానకి రామయ్య, సుంకర శ్రీనివాసరావు, బత్తుల నాగేశ్వరరావు, శంకర శెట్టి సుబ్బారావు,భక్తులు పాల్గొన్నారు





## వైసీపీ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా కామిరెడ్డి

### గోపిరెడ్డిని సత్కరించిన శ్రీనివాస్ రెడ్డి



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా డాక్టర్ సెల్ నూతన అధ్యక్ష పదవికి డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు ఆయనకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక పత్రం అందుకున్నట్లు ఆదివారం ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను అధ్యక్ష పదవికి సిఫార్సు చేసిన నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇంఛార్జి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అధినేత వైఎస్.జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అన్ని నియోజకవర్గాల్లో ఉన్న ఇంఛార్జులకు ధన్యవాదాలు చెప్పారు. అదేవిధంగా తనకు అప్పగించిన బాధ్యతలను పార్టీకి గౌరవంతో పాటు బలోపేతానికి శక్తివంచనమేర కృషి చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా గోపిరెడ్డి మాట్లాడుతూ.. ఈఎన్టీ వైద్యునిగా కామిరెడ్డి అందరికీ సుపరిచితులని చెప్పారు. గత ఇరవై ఏళ్ళ నుంచి వైద్య వృత్తిలో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. రాజకీయాలోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉందని, డాక్టర్ సెల్ పదవికి కామిరెడ్డి అన్ని విధాలా అర్హులని పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో చిరుసత్కారం చేశారు. ఈకార్యక్రమంలో వైద్యులు కంజుల జగన్మోహన్ రెడ్డి, పల్లకి వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాలూరి శ్రీనివాస్ రెడ్డి, ఓరుగంటి సురేష్, కామిరెడ్డి నర్సిరెడ్డి, నాగిరెడ్డి, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు తమ్ముళ్ళ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక..ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఐలాండ్ సెంటర్ నందు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, తెలుగుదేశం,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శివశక్తి ఫౌండేషన్ ఫ్రిడ్జ్ వితరణ



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ ఎన్నెస్పీ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కుటుంబ ఆధ్వర్యంలో నడుస్తున్న శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.14,600 విలువగల శాంసంగ్ ఫ్రిడ్జ్ ను విరాళంగా అందించారు. ఆదివారం ఈ మేరకు ఫౌండేషన్ ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ ఫ్రిడ్జ్ ను ఆస్పత్రి వైద్యురాలు పర్వీన్ బేగం, ఆరోగ్య సిబ్బందికి ఫౌండేషన్ అందజేశారు. ఆస్పత్రికి దిల్లీ నుంచి పర్యవేక్షక బృందాలు వస్తున్న నేపథ్యంలో దాతల సహకారంతో లోటు ఉన్న మౌలిక వసతులన్నీ ఏర్పాటు చేస్తున్నారు. ఇదే క్రమంలో ఆస్పత్రి వైద్యురాలు పర్వీన్ చీఫ్ విప్ జీవీని కలసి విషయం తెలపగా వెంటనే ఫ్రిడ్జ్‌ను సమకూర్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆస్పత్రి వైద్యులు సిబ్బంది చీఫ్ విప్ జీవీ, ఆయన సతీమణి శివశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు జీవీ లీలావతికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పివి సురేష్ బాబు, గట్టుపల్లి శ్రీను, మోటుపల్లి నరసింహారావు, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పదో తరగతి పరీక్షలు

**పరీక్షల రాసే విద్యార్థులకు ఉచిత బస్సులు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు కూడా పూర్తి చేశారు. పదో తరగతి పరీక్షల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు స్థానిక అధికారులు తెలిపారు. అలాగే స్వచ్ఛంద సంస్థలు సైతం విద్యార్థులకు పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఉచితంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసినట్లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. అరగంట ముందుగానే ఎగ్జామ్ సెంటర్లకు చేరుకొని జయప్రదంగా పరీక్షలు రాయాలన్నారు. టెన్త్ ఎగ్జామ్స్ రాస్తున్న విద్యార్థుల వద్ద బస్ పాస్ లేకపోయినా.. వారి హాల్‌టికెట్ చూసి పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ఎక్కించుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. రేపటి(సోమవారం) నుంచి 6.15లక్షల మంది టెన్త్ పబ్లిక్ పరీక్షలు రాయబోతున్నారు.

## జిల్లా పోలీసు విభాగానికి డ్రోన్ కెమెరాను బహూకరించటం అభినందనీయం

**పోలీస్ కార్యాలయంలో దాతను సన్మానించిన పోలీసులు**

**జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్**



**గుంటూరు. క్రైమ్, మేజర్ న్యూస్ :** సామాజిక బాధ్యత, సేవా దృక్పథంతో గుంటూరు పోలీస్ విభాగానికి ఒక డ్రోన్ కెమెరాను బహూకరించడం అభినందనీయమని జిల్లా ఎస్ పి ఎస్. సతీష్ కుమార్ అన్నారు. వట్టిచెరుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లడిగుంట గ్రామానికి ఉప్పుటూరు ఇచ్చిన రాములు కుమారుడు చిన్న రాములు వారి కుమారుడు రామ్ చౌదరి సంయుక్తంగా నిర్వహిస్తున్న చిన్న రాములు సేవా ట్రస్ట్ తరపున అత్యధిక సాంకేతిక తతో కూడిన కెమెరాను జిల్లా పోలీస్ విభాగానికి అందజేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో ప్రజాహితం కొరకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. చిన్న రాములును స్ఫూర్తిగా భావించి ప్రజా రక్షణ కొరకు పోలీసు వారు చేస్తున్న కృషికి, సేవలకు తమ వంతు సహకారం అందించడానికి మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలను బహూకరించాలని కోరుతున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలు, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల నిమిత్తం దాతలు అందజేశారని తెలిపారు. డ్రోన్ టెక్నాలజీ వినియోగించి నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాకింగ్, ఈవ్ టీజింగ్ రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాల్లో, అసాధ్యేక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగే అవకాశమున్న శివారు నివాస ప్రాంతాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలు ముందుగా గుర్తించి ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి మెగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వివిఐపీలు, వీఐపీల బందోబస్తుల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాల సహాయంతో పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య కూడలలో ట్రాఫిక్ నియంత్రణ , సుదూర ప్రాంతాల లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తుండటం జరుగుతుందని తెలిపారు. అనంతరం డ్రోన్ కెమెరా వట్టిచెరుకూరు పోలీస్ స్టేషన్ వారికి అందజేశారు. కార్యక్రమంలో వట్టిచెరుకూరు సీఐ రామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో 58 అడుగల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తాం

- అమరజీవి నివాసాన్ని మ్యూజియంగా తీర్చిదిద్దుతాం
- 12 నెలలు 12 కార్యక్రమాలతో 125వ జయంతి ఉత్సవాలు
- పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో 2047కి రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజుల పాటు కఠోర దీక్ష చేసి ఆత్మ బలిదానం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని 58 అడుగుల ఎత్తుతో అమరావతి రాజధానిలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. వచ్చే జయంతి నాటికి ఈ విగ్రహ నిర్మాణం పూర్తిచేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అమరావతిలోనే మెమోరియల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా పొట్టి శ్రీరాములు స్వగ్రామమైన పడమటిపల్లిలోని నివాసాన్ని మ్యూజియంగా రూపుదిద్దుతామని, గ్రామంలో ఆధునిక వసతులతో ఆరోగ్య కేంద్రం, హైస్కూల్ భవనాన్ని నిర్మిస్తామని అన్నారు. గ్రామస్తుల విన్నపం మేరకు బకింగ్ హామ్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**పొట్టి శ్రీరాములు త్యాగఫలమే భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది**

జనం కోసం, తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు బతికారు. భూమిపై ఎంతోమంది పుడతారు కానీ కొందరే చరిత్రలో నిలిచిపోతారు. తెలుగువారి చరిత్ర ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు గుర్తుంటారు. ఆయన చేసిన త్యాగ ఫలితమే భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది. బ్రిటీష్ వారు ప్రజలను ఇబ్బందులు పెట్టి, ఇక్కడి సంపదనంతా వారి దేశానికి తరలించుకుపోయారు. బ్రిటీష్ వారు పాలనా సౌలభ్యం కోసం కొన్ని ప్రెసిడెన్సీలను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక ప్రజల్లో ప్రగాఢమైన ఆత్మాభిమానం వచ్చింది. పొట్టి శ్రీరాములు1901 మార్చి 16న మద్రాసులో పుట్టారు. పుట్టింది మద్రాసులోనైనా వారి కుటుంబం మొదట నెల్లూరులోనే ఉంది. ఏ భాష మాట్లాడేవారిని ఆ భాష వారే పాలించుకునే అవకాశం రావాలని పొట్టి శ్రీరాములు కోరుకున్నారు. తెలుగు భాష మాట్లాడేవారికి ప్రత్యేకంగా ఒక రాష్ట్రం కావాలని పోరాడి ఆత్మార్పణ చేశారు. ఆయన పోరాటం చేసే సమయంలో ప్రజలు పెద్దగా ముందుకురాలేదు. ఆ సమయంలో కేంద్రం కూడా దిగిరాలేదు. అయినా 58 రోజుల పాటు కఠోర దీక్షచేసి 1952 డిసెంబర్ 15న ఆత్మబలిదానం చేశారు. పొట్టిశ్రీరాములు చనిపోయిన తర్వాత ప్రజల్లో ఆగ్రహావేశాలు రేకెత్తాయి. దీంతో ప్రత్యేక రాష్ట్రం ఇస్తున్నామని 1952 డిసెంబర్ 19న పార్లమెంట్‌లో నెహ్రూ ప్రకటించారు. 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయనున్నట్లు ఆ ఏడాది మార్చి 25న నాటి ప్రధాని నెహ్రూ ప్రకటించారు. అక్టోబర్ 1న ఆంధ్రరాష్ట్రం స్వపరిపాలనలోకి వచ్చింది. తర్వాత తెలంగాణలో కలిసిపోవడం, మళ్లీ 2014లో రెండు రాష్ట్రాలుగా విడిపోవడం జరిగిపోయింది. అందుకే ఆయన ఆత్మబలిదానంను డిసెంబర్ 15ను ఘనంగా నిర్వహించాం.' అని సీఎం అన్నారు.



**2047 నాటికి నెంబర్-1 రాష్ట్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నాం**

పొట్టి శ్రీరాములు త్యాగంతో ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్‌ను 2047 నాటికి నెంబర్ వన్ గా మార్చాలని పనిచేస్తున్నాం. ఆయన పేరుతో మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన అభిమానులు, సమాజం ముందుకొచ్చి త్యాగాలను గుర్తు చేసేలా ట్రస్ట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ముందుకొచ్చిన వారిని అభినందిస్తున్నా. ప్రజలు చేసేది స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. వ్యక్తుల త్యాగాలు ఒకట్రెండు రోజులు గుర్తుంచుకోవడం కాదు... చరిత్ర ఉన్నంత వరకు గుర్తుంచుకుని భావితరాలకు వారి స్ఫూర్తిని అందించాలి. తెలుగుజాతి కోసం ఏ విధంగా ఆత్మబలిదానం చేశారో చరిత్ర తెలియని వారికి వివరించాలి. పొట్టి శ్రీరాములు పేరును నెల్లూరు జిల్లాకు పెట్టింది మేమే.

**12 నెలలు...12 కార్యక్రమాలు**

ఈ రోజుకు 125వ జయంతి వేడుకల్లోకి అడుగుపెట్టాం. వచ్చే ఏడాది మార్చి 16 వరకు ప్రతినెలా ఒకటి చొప్పున 12 రకాల కార్యక్రమాలు చేపడతాం. అప్పటికి 125వ జయంతి ఉత్సవాలు పూర్తవుతాయి. ఈ ఉగాది నుంచి పీ4 విధానాన్ని అమలు చేస్తున్నాం. ఇది జయప్రదం చేస్తే సమాజంలో సుస్థిరత ఉంటుంది. ఊర్లో ఉండేవారు అక్కడే ఉండిపోతారు. అందుకే పేదలను పైకి తీసుకురావాలి. రాబోయే 5 ఏళ్లలో పేదరిక నిర్మూలనకు ప్రతివ్యక్తి జీవన ప్రమాణాలను పెంచేందుకు ఇబ్బందిలేకుండా ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది. వైశ్యుల్లోనూ పేదలు ఉన్నారు. సమాజహితం కోసం అందరూ పని చేయాలి. పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని మనం ముందుకు తీసుకెళ్లాలి. తెలుగు రాష్ట్రం కోసం ఆయన ఆత్మబలిదానం చేశారు. కనీసం తెలుగుజాతి కోసం మీరు పదిమందిని పైకి తీసుకురావాలి... పదిమందికి ఆయన త్యాగాలను వివరించి స్ఫూర్తి రావాలి.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# వచ్చే నెల 1 నుంచి రేషన్ కార్డుదారులకు కందిపప్పు ..!

## రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం - కందిపప్పు సేకరణకు కసరత్తు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎన్నాళ్లకెన్నాళ్లకు ఏపీలో రేషన్ కార్డులు ఉన్నవారికి ప్రభుత్వం తీపికబురు చెప్పింది. వచ్చే నెల నుంచి కందిపప్పు ఇచ్చేందుకు ప్లాన్ చేస్తోంది. గత రెండు, మూడు నెలలుగా రేషన్‌లో కందిపప్పు అందడం లేదు.. ఏప్రిల్ నుంచి రేషన్‌లో కందిపప్పు పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. కందిపప్పు తగినన్ని లేవంటున్నారు.. పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. రేషన్ కార్డులు ఉన్నవారికి ఊరట దక్కే అవకాశం ఉంది. రెండు, మూడు నెలలుగా రేషన్‌కార్డులు ఉన్నవారికి కందిపప్పు సరిగా అందడం లేదు. దీంతో అధికారులు కందిప్పు అంశంపై ఫోకస్ పెట్టారు. వచ్చే నెల (ఏప్రిల్)లో కందిపప్పు పంపిణీని క్రమబద్ధీకరించడానికి ఉన్నత స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు జిల్లాల్లోనే కంది పండుతోంది.. ప్రభుత్వం వారి నుంచి సేకరించి రాష్ట్రమంతటా సరఫరా చేయాల్సి ఉంది. కంది రైతులు పంటను బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ధర పలుకుతోందని ప్రభుత్వానికి కాకుండా వ్యాపారులకు అమ్మేస్తున్నారు. ఈ కారణంగా కందిపప్పు నిల్వలు సరిపోవడం లేదు.. మహారాష్ట్రం నుంచి కందిపప్పు తెప్పించి ఇస్తున్నారు. అయితే వచ్చే నెల నుంచి కందిపప్పు పంపిణీని క్రమబద్ధీకరిస్తారన్న ఆశాభావంతో ఉన్నారు అధికారులు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ముందుగా డీడీలు కట్టిన డీలర్లకు కందిపప్పు సరఫరా చేసినా.. సుమారు 50 శాతం మందికి అందింది. మార్చి నెలలో మాత్రం కుదరలేదు. గతేడాది నవంబరు, డిసెంబరు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డులు ఉన్నవారికి డిపోల ద్వారా పూర్తి స్థాయిలో బియ్యం, పంచదారతో పాటు కందిపప్పు పంపిణీ చేశారు. జనవరిలో కందిపప్పు పంపిణీ అంతంతమాత్రంగానే జరిగింది. మార్చిలో పంచదార, బియ్యం మాత్రమే ఇచ్చారు.. అసలు రేషన్ డిపోలకు కందిపప్పు రాకపోవడంతో పంపిణీ జరగడం లేదు. రేషన్ షాపుల్లో కిలో కందిపప్పు రూ.67కే ఇస్తుండగా.. బహిరంగ మార్కెట్‌లో ధర రూ.120 నుంచి రూ.160 వరకు ఉంటోంది. ఫిబ్రవరిలో కందిపప్పు పంపిణీ నిలిచిపోగా మార్చి నెలలోనైనా ఇస్తారని భావించారు.. కానీ ఈ నెలలో కూడా పంపిణీ చేయలేకపోయారు. సామాన్యులకు కందిపప్పు ధరలు భారంగా మారాయి.. అందుకే రేషన్ షాపుల ద్వారా కందిపప్పును పంపిణీ చేయాలని కోరుతున్నారు. ఏప్రిల్‌లోనైనా అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కార్డుదారులు కోరుతున్నారు.



అంతేకాదు ప్రభుత్వం మారుతున్న ఆహారపు అలవాట్లకు తగిన విధంగా పేదలకు రాగులు, జొన్నలు ఇవ్వాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే రాగుల ఉత్పత్తి సరిపడా లేదు.. అందుకే రాయలసీమకు మాత్రమే రాగుల పంపిణీని పరిమితం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ జొన్నలు అందించేందుకు సిద్ధమయ్యారు. కొన్ని జిల్లాల్లో ప్రజలు జొన్నలు తీసుకోవడానికి ఇష్టపడటం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. గతేడాది అక్టోబరు నుంచి కందిపప్పు, గోధుమ పిండి సరఫరాను పునరుద్ధరించారు. అయితే ఆ తర్వాత కందిపప్పు పంపిణీ ఆగిపోయింది. ఏప్రిల్ నెలలో సాధ్యమైనంత వరకు కందిపప్పును సరఫరా చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.. మరి చూడాలి. వచ్చే నెల అయినా కందిపప్పు పంపిణీ చేయడం సాధ్యపడుతుందో చూడాలి.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న గోపిరెడ్డి




**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
నరసరావుపేట పట్టణంలోనే కోటప్పకొండ రోడ్ చీకటి కాలనీ దగ్గర కుమారి రాజు, వెంకట లక్ష్మి గార్ల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వార్డు ఇంచార్జిలు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి వైసీపీ కార్యాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని వైసీపీకార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి రెడ్డి పాల్గొన్నారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భాష ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు ఆంధ్ర రాష్ట్ర అవతరణ సాధించుట కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, అసువులు బాసిన మహనీయులు త్యాగశీలి పొట్టి శ్రీరాములన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పార్టీ అనుబంధ విభాగాల స్టేట్, జిల్లా,మండల, గ్రామ, వార్డ్ నాయకులు పాల్గొన్నారు.



# ఇంటర్ విద్యలో కీలక మార్పులు ..!

### ఏప్రిల్ నుంచే క్లాసులు..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కొంత కాలంగా జరుగుతున్న కసరత్తు మేరకు తాజాగా ఇంటర్మీడియట్ విద్యలో పలు కీలక మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏప్రిల్ నుంచే అడ్మిషన్లు ప్రారంభించాలని నిర్ణయించారు. దీంతో 2025-26 విద్య సంవత్సరం నుంచి జూన్ 1వ తేదికి బదులుగా ఏప్రిల్ 1వ తేదీ నుంచే ప్రభుత్వ కళాశాలలు ప్రారంభం కానున్నాయి. 2026లో పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరిలో, ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు ఏప్రిల్ 7వ తేదీ నుంచి ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు.

**ఇంటర్‌లో సంస్కరణలు**

ఇంటర్మీడియట్ విద్యా విధానంలో మార్పులు తీసుకొచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తాజాగా జరిగిన ఇంటర్ సమీక్షలో ఈ మేరకు పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. అందులో భాగంగా.. ఇంటర్మీడియట్‌లో ఇక నుంచి విద్యార్థులు ఎం.బైపీసీ చదువుకునే అవకాశాన్ని కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గణితంలో ఏ,బీ పేపర్లు రద్దు చేసి ఇకపై వంద మార్కులకు ఒకటే పరీక్ష నిర్వహిస్తారు. సైన్స్ సబ్జెక్టుల్లో మార్కులను 60 నుంచి 85కు పెంచారు. ఏటా ఫిబ్రవరిలోనే పబ్లిక్ పరీక్షలు నిర్వహించేలా కీలక సంస్కరణలకు ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆమోదం తెలిపింది. ఇంటర్మీడియట్‌లో ఇకపై ఎం.బైపీసీ గ్రూపు చదవడం వల్ల విద్యార్థులు మెడికల్, ఇంజినీరింగ్ రెండింటికి అర్హత సాధిస్తారు. నీట్, జేఈఈలు రాసుకోవచ్చు.

**సబ్జెక్టులపై నిర్ణయం**

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు రద్దు చేయాలని గతంలో వచ్చిన ప్రతిపాదనను ఇంటర్మీడియట్ విద్యామండలి నిలిపివేసింది.




వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీ డియట్ ప్రథమ సంవత్సరంలో జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి సిలబస్‌ను అమలు చేయనున్నారు. విద్యార్థులు ఆరు సబ్జెక్టులతో ఎం.బైపీసీ కోర్సు చదువుకునే అవకాశం కల్పించారు. మార్చిన సిలబస్ ప్రకారం కొత్త పాఠ్యపుస్తకాలను ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా ఇస్తారు. గ్రూపులో ఐదు సబ్జెక్టులు ఉంటాయి. రెండు భాష సబ్జెక్టుల్లో ఆంగ్లం తప్పని సరిగా చదవాల్సి ఉంటుంది. రెండో భాష సబ్జెక్టు ఐచ్ఛికంగా ఎంపిక చేసుకోవచ్చు. అదే విధంగా ఎంపీసీ విద్యార్థి రెండో భాష తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ స్థానంలో జీవశాస్త్రం తీసుకుంటే ఎం.బైపీసీ చదవొచ్చు. లేదంటే నచ్చిన సబ్జెక్టును ఎంపిక చేసుకునే అవకాశం కల్పించారు.

**పేపర్లలో మార్పులు**

ఇంటర్ విద్యార్థులకు ప్రస్తుతం గణితంలో ఏ, బీగా పేపర్లు 150 మార్కులకు ఉండగా వచ్చే ఏడాది మొదటి సంవత్సరం విద్యార్థులకు 100 మార్కులకే పేపర్ ఉంటుంది. అదే విధంగా భౌతిక, రసాయనశాస్త్రాలు ప్రస్తుతం 60 మార్కులకు ఉండగా ఇది 85మార్కులకు పెరగను న్నాయి. రెండో ఏడాదిలో 30మార్కులకు ప్రాక్టీకల్స్ ఉంటాయి. వృక్ష, జంతు శాస్త్రం కలిపి జీవశాస్త్రంగా ఒకే సబ్జెక్టుగా ఉంటాయి. ఇది 85 మార్కులకు ఉంటుంది. ఇందులో 43మార్కులు వృక్షశాస్త్రం, 42 మార్కులు జంతుశాస్త్రం ఉంటుంది. మిగతా 15 మార్కులకు ప్రాక్టీకల్స్ ఉంటాయి. భాష సబ్జెక్టులు వంద మార్కులకు ఉంటాయి. నీట్, జేఈఈ, ఈఏపీసెట్ లాంటి పోటీ పరీక్షల మెటీరియల్‌ను బోర్డు పోర్టల్‌లో ఉంచుతారు. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు కోచింగ్ తోపాటు మెటీరియల్ ఉచితంగా ఇస్తారు.

**ఏప్రిల్ నుంచే కళాశాలలు**

2025-26 విద్యా సంవత్సరం నుంచి జూన్ ఒకటో తేదీకి బదులు ఏప్రిల్ 1 నుంచే జూనియర్ కళాశాలలు ప్రారంభమవుతాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ ఏప్రిల్ 7నుంచి మొదలవుతాయి. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 2026లో కాకుండా ఫిబ్రవరి చివరి వారం నుంచే నిర్వహిస్తారు. వృత్తి విద్యా కోర్సుల్లో డ్యూయల్ సర్టిఫికెట్ విధానం ఉంటుంది. ఒకటి జాతీయ నైపుణ్య కౌన్సిల్ సర్టిఫికెట్‌తోపాటు ఇంటర్మీడియట్ బోర్డు మరో సర్టిఫికెట్ ఇస్తుంది. దీంతో పాటుగా 1973 నుంచి 2003 వరకు ఉన్న సర్టిఫికెట్లను డిజిటలైజేషన్ చేయాలని తాజా సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు.

## శాఖా గ్రంథాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శాఖా గ్రంథాలయంలో శాఖా గ్రంధాల అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవేయనాడని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి గన్ని వలపించారు.కార్యక్రమంలో ఆర్ఎంపి నాగరాజు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో శ్రీరాములుకు నివాళులు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం కార్యాలయంలో పొట్టి శ్రీరాములు గారి 124 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గం యువనాయకులు డా"చదలవాడ ఆదిత్య పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య ఆర్యవైశ్య ప్రముఖులు టీడీపీ కూటమి నేతలు పాల్గొని పొట్టి శ్రీరాములు గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు నేతలు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలుగువారి కోసం ఒక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన ఆ మహనీయుని త్యాగచరితను మననం చేసుకున్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో...



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నేడు అమరజీవి పొట్టిశ్రీరాములు గారి 124వ జయంతి వేడుకలు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శివుని బొమ్మ వద్ద పొట్టి శ్రీరాములు గారి కాంస్య విగ్రహం వద్ద, అలానే స్థానిక తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి మరియు జిల్లా కలెక్టర్ గారి ఆఫీసు నందు పొట్టిశ్రీరాములు గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు అత్తులూరి సుబ్బారావు మాట్లాడుతూ ఆనాటి మద్రాసియులు అని పిలవబడే తెలుగువారి ఆత్మగౌరవం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను త్యాగం చేసి తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ, తడికమళ్ల బాల, ఐనవోలు సాంబశివరావు, కొత్తూరి హనుమంతరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ %డ% ఇండస్ట్రీ అధ్యక్షుడు వనమ సాంబశివరావు, కొత్తమాసు మెహర్, మిరియాల హరి, దొగిపర్తి విజయ్, చిలకల కాంత్, ప్రకాష్, శివ, అనిల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య పెద్దలు ప్రముఖులు పాల్గొన్నారు.

## దుగ్గిరాలలో పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు గాందేయవాది, సంఘ సంస్కర్త, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులు పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు కీర్తిశేషులు ఫోటో శ్రీరాములు 120 వ జయంతి సందర్భంగా ఆదివారం ఘనంగా నివాళు లర్పించారు. దుగ్గిరాల వంతెన వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి కూటమి నాయకులు పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చుందూరు ఉమామహేశ్వరరావు, గూడూరు వెంకటరావు, పసుపులేటి శ్రీనివాసరావు, భాస్కర్, కే సుధీర్ బాబు, ఏ. సత్యనారాయణ, చుందూరు లక్ష్మణ్ కుమార్, మోహన్ కుమార్, వంకదార ఫణి కుమార్, చల్లా వెంకటేశ్వర రెడ్డి, గరిక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప నాయకులు పొట్టి శ్రీరాములు

### పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** గొప్ప నాయకుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని పల్నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గారు భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అనుసరించిన గొప్ప నాయకుడు. ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడు.పుట్టింది: 16 మార్చి 1901, నెల్లూరు జిల్లా వృత్తి: స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది తెలుగు ప్రజల హక్కుల కోసం పోరాటం మరణం: 15 డిసెంబర్ 1952 (ఉపవాస దీక్షలో) వారి యొక్క ప్రాణాలను కోల్పోయినట్లుస్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పిలుపు మేరకు భాగస్వామ్యమైనారు. హరిజన %బజూశ్రీఅట్% కోసం సేవ చేశారు.తెలుగువారి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేశారు. పొట్టి శ్రీరాములు చేపట్టిన నిరాహార దీక్ష 58 రోజులు కొనసాగింది. దీని ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించింది. 1953లో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడిందని పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ప్రతి సంవత్సరం ఆయన జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పొట్టి శ్రీరాములు గారి జీవితం మనకు ధైర్యం, త్యాగం, పట్టుదల ఎలా ఉండాలో నేర్పుతుంది. తెలుగు ప్రజల భవిష్యత్తు కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడికి మనం గౌరవంగా శ్రద్ధాంజలి ఘటించాలని నేటితరం యువతీ యువకులకు ఆదర్శప్రాయుడని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ సత్తి రాజు, వెల్ఫేర్ ఆర్ఐ గోపీనాథ్, మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రంతో తెలుగువారికి గుర్తింపునిచ్చిన అమరజీవి

### పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు నివాళి




**వినుకొండ మేజర్ న్యూస్ :** మనకంటూ ఒక రాష్ట్రం లేకుండా మద్రాసీలుగా పిలుస్తున్న రోజుల్లో ప్రత్యేకరాష్ట్రాన్ని సాధించి తెలుగువారికి గుర్తింపునిచ్చిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. తెలుగువారి కోసం రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి లక్ష్యం సాధించారని, భాషాప్రయుక్త రాష్ట్రాలకూ ఆద్యుడిగా నిలిచారన్నారు. అలాంటి వ్యక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం వినుకొండ పాత మార్కెట్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం, కుల వివక్ష అధికంగా ఉన్న ఆ రోజుల్లో సామాజిక రుగ్మతలపై పోరాటం చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆశయం కోసం ప్రాణాలు త్యాగం చేసిన భారతదేశ అతి ముఖ్యుల్లో ఒకరుగా నిలిచారంటూ నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు లాంటి అయిదుగురు ఉంటే దేశాన్ని స్వాతంత్ర్యం ఎప్పుడో సాధించేవాడిని అన్న మహాత్మాగాంధీ మాటలే అమరజీవి గొప్పతనానికి నిదర్శమన్నారు. గాంధీ సూచించిన అహింస, ధర్మం. హరిజనోద్ధరణ, సత్యం కోసం పోరాడిన పొట్టి శ్రీరాములు నేటి యువతకు ఆదర్శమన్నారు. దేశం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలనుకునే ప్రతిఒక్కరికీ ఆయనో స్ఫూర్తిదీపమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూ డా అదే అహింసా రాష్ట్రంలో ముందుకు వెళ్తున్నారని అన్నారు. హింసకు తావు లేకుండా ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు కాపాడుతూ రాష్ట్రాభివృద్ధి అహర్నిశలు శ్రమిస్తున్నారని, అందుకే ప్రజలు చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి జేజేలు ప లుకుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మున్సిపల్ ఛైర్మన్ డా. దస్తగిరి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఆయుబ్‌ఖాన్ సహా పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# మాణిక్యవేల్ కుటుంబానికి పెమసాని పరామర్శ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఇటీవలే కాలం చేసిన కీర్తిశేషులు అరుణాచలం మాణిక్యవేల్ కుటుంబాన్ని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం పరామర్శించారు. మాణిక్యవేల్ గారి కుమారుడు పర్వీన్ రాజును, ఆయన కుటుంబాన్ని వారి నివాసానికి వెళ్లి పెమ్మసాని పరామర్శించారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ గుంటూరు ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించిన మాణిక్య వేలు ఎంతో మందికి ఉపాధిని కల్పించారన్నారు. ఈ పరిసరాల్లో పారిశ్రామికంగా ఎంతగానో సహకరించారని, మాణిక్యవేలు దాతృత్వ గుణం గురించి నేటికీ ప్రతి ఒక్కరూ కొనియాడు తుంటారని, అటువంటి మీ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ సహకరిస్తాం అని పెమ్మసాని మాణిక్యవేలు కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్రబాబు (నాని), డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్ ఈరంటి హరిబాబు, మాజీ కార్పొరేటర్ ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
వి.లూథర్ – నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
బి.గురవయ్య – వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
రమేష్ – క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991

"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.